

ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు : ఎస్పి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 19న జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 16 కేంద్రాలను సిద్ధం చేశామని ఎస్పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. గురువారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఎపిఎస్ఎల్పిఆర్బి నిర్వహించబోయే ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలకు 7835 అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరైయ్యే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ పరీక్షలకు రెండు పేపర్లు ఉంటాయని, మొదటి పేపరు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. 2వ పేపర్ మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ పరీక్షలకు హాజరైయ్యే అభ్యర్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తోపాటు ఫోటో కలిగిన ఒరిజినల్ గుర్తింపు కార్డు విధిగా వెంట తెచ్చుకోవాలన్నారు. బ్లూ, బ్లాక్ బాల్ పెన్నుతో మాత్రమే రాయాల్సి ఉంటుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షణ్ అమలులో ఉంటుందన్నారు.

ముఖ హాజరు నుంచి

మున్సిపల్ కార్మికులను మినహాయించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ నుంచి మున్సిపల్ కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియ న్ (సిఐటియు) డిమాండ్ చేసింది. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ పి.స్రవంతి జయవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, రూరల్ కార్యదర్శి ఎ దేశమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు మాదిరిగానే మున్సిపల్ కార్మికులను తమ సొంత ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ హాజరు వేసుకోవాలని తెలియజేశారన్నారు. విధి నిర్వహణలో భాగంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు సెక్రటరీలు మున్సిపల్ కార్మికుల ముఖ హాజరు తీసుకుంటున్నారన్నారు. అధికారులు తీసుకుంటున్న ముఖ హాజరును పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం కార్మికులు సైతం తమ సెల్‌ఫోన్లలో యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని ముఖ హాజరు తీసుకోవాలని చెప్పడం దారుణమన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు స్మార్టు ఫోన్లు వినియోగించే ఆర్థిక స్తోమత లేదన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ముఖ హాజరు నమోదు పద్ధతి అమలు జరిగితే మున్సిపల్ కార్మికుల జీతాలలో కోత, విధుల నుంచి తొలగించేందుకు ఎక్కువ అవకాశం ఉందన్నారు. మున్సి పల్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు అని వాపోయారు. ప్రభుత్వం పరిస్థితిని అర్థం చేసుకొని మున్సిపల్ కార్మికుల సమస్యపై సానుకూలంగా స్పందించి తక్షణమే ముఖ హజరు విధానం నుంచి మినహాయించి పాత పద్ధతిలోనే హాజరువేయాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసులు, లోకేష్, చెన్నయ్య, రాజమ్మ, శైలజ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మేయర్‌తో చర్చిస్తున్న యూనియన్ నాయకులు

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పోలీస్టే షన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మాధవరావును సస్పెండ్ చేస్తూ ఎస్పి సిహెచ్ విజయరావు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ పట్ల మాధవ రావు అసభ్యకరంగా ప్రవర్తించడంతో సదరు మహిళ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ఎస్పి విచారణకు ఆదేశించారు. క్రమశిక్షణచర్యల్లో భాగంగా హెడ్ కానిస్టేబుల్‌ని సస్పెండ్ చేసినట్లు డిఎస్పి కండే శ్రీనివాసులు తెలిపారు.

ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశామని, నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈనెల 23 వరకు నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 24న నామినేషన్ల పరిశీలన, 27వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల్లోగా నామినేషన్ల ఉపసంహారణకు గడువు విధించినట్లు పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రచురిస్తామన్నారు. మార్చి 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించనునట్లు వెల్లడించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సుళ్లూరుపేట, గూడూరు, నెల్లూరు, కావలి, ఆత్మకూరు డివిజన్ లలో పోలింగ్ కు ఏర్పాట్లు చేసామని చెప్పారు.

కూర్మనాథ్, రిటర్నింగ్ అధికారి

పీఠాధిపతిపై చర్యలు తీసుకోవాలి

ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎ.ఎస్.పేట దర్గాలో మహిళలపై జరుగుతున్న ఆకత్యాలను అరికట్టాలని, మహిళలపై వికృత చేష్టలకు పాల్పడుతన్న దర్గా పీఠాధిపతి హాఫీజ్ పాషాను శిక్షించేవిధంగా తగు చర్యలు తీసుకుని దర్గా పవిత్రతను కాపాడాలని ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఆ సంఘం ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్. మస్తాన్ బి మాట్లాడుతూ ఏ.ఎస్ పేటదర్గాకు 260 .ఏళ్ల చరిత్ర ఉందన్నారు. కుల,మతాలకు అతీతంగా లక్షాలాదిగా భక్తులు వస్తుం టారన్నారు. ప్రధానంగా హైదరాబాద్, కడప ,చెన్నై నుంచి మహిళా మానసిక రోగులు వస్తుంటారన్నారు. నెలల తరబడి వైద్యం పేరుతో రూములు అద్దెకు తీసుకుని ఉంటారన్నారు. వారి బలహీనతలను ఆసరా చేసుకుని దర్గా పీఠాధిపతి మహిళలపై ఆకత్యాలకు పాల్పడుతుండటం దుర్మార్గమన్నారు. నగర రూరల్ కార్యదర్శులు ,కె.పద్మ . షేక్. షాహీన బేగం. ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు షంషాద్.జాకీరా.సుధారాణి పాల్గొన్నారు

కలెక్టరేట్‌లోని పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

ఇరిగేషన్ రంగంపై నిర్లక్ష్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అనంతసాగరం

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం, సోమశిల జలాశయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ గురువారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ రంగం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. హైకోర్టు పట్ల రాయలసీమ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ అన్యాయం చేశారన్నారు. అమరావతి శాసన రాజధానిగా ఉంటుందని, ఎప్పుడో వచ్చి మీటింగ్ పెట్టుకుని పోతామని మంత్రి అనడం సిగ్గుచేటన్నారు. నాలుగు రోజుల మీటింగుకు 50 వేల ఎకరాల భూమి, వేల కోట్లు ఖర్చు పెట్టి బిల్డింగులు కట్టడం అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ రాజధాని అని చెప్పడానికి నీకులేదని, అసెంబ్లీలో చర్చ జరుపవని, శాసన మండలిని రద్దు చేస్తామని చేయకుండా, హైకోర్టులో తీర్పు వెలువడుతుందనగానే సుప్రీం కోర్టులో 23వ తేదీ చర్చకు వస్తుందనగా ముఖ్యమంత్రి, మంత్రులు విశాఖ రాజధానిగా ఉంటుందని అనడం న్యాయ వ్యవస్థలపై గౌరవం లేదని విమ ర్శించారు. అమరావతి రాజధానిగా ఉండాలని అన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని అమరావతి రాజధానిగా ఉంటుందన్నారు.

సోమశిల అధికారులతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ధరల స్థిరీకరణపై చర్చ

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను విక్రయించుకునేందుకు పట్టణంలోని చేపల మార్కెట్ పక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు కేటాయించాలని ఆలోచి స్తున్నట్లు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ పై సమావేశం జరిగింది.ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రోత్సహించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన మేరకు పంటల దిగుబడి వచ్చినప్పటికీ గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉందన్నారు. గిట్టుబాటు ధరలు రాబట్టుకోవడం కోసం ఈ మార్కెటింగ్ విధానం తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎటిటిఫ్)ఆరోపించింది. గురువారం తహశీల్దార్‌కు ఎపిటిఎఫ్ ప్రతిని ధులు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడు తూ ఉపాధ్యా యులకు సంబంధి ంచిన అనేక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్నారు. ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇంగిలాల బాలకష్ణ, జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి హాజరత్, జిల్లా కౌన్సిలర్లు తోట శ్రీనివాసులు, స్టేట్ మహిళ కార్యదర్శి ఏ శ్రీదేవి, నారాయణ, సత్యసేన, రామ్మోహన్, అహ్మద్ భాషా, వెంకట్రావు ఉన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోడూరు పంచాయతీ చెన్న పల్లెపాలెం హైస్కూల్లో ర్యాగింగ్, దిశ యాప్ అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఎస్ఐ ఇంద్రాసేన రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం వల్ల ఎదుటివారు మానసికంగా చాలా ఇబ్బం దులు పడతారని ఎస్ ఐ తెలిపారు. ర్యాగింగ్ చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు ఎదుర్కొని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారన్నారు. విద్యార్థులు ఎవరూ కూడా ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మహిళల భద్రత కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశ యాప్ ను అమలులోకి తెచ్చారని అయన చెప్పారు. ఈ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఎం రూపా, ఫణి కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

శివాలయం ముస్తాబు

ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన పొదలకూరులోని కామాక్షితాయి, రామలింగేశ్వర స్వామి ఆలయం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. పొదల కూరు శివాలయం ట్రస్ట్ బోర్డు పాలక మండలి ఆధ్వర్యంలో స్థానిక కామాక్షితాయి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేడుకలను ఆరు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

మహాశివరాత్రి వేడుకలకు

పటిష్ట బందోబస్త్ : ఎస్పి

ప్రజాశక్తి-నెల్లూరు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి సిహెచ్ విజయరావు తెలిపారు. గురువారం ఆయన నగరంలోని మూలాపేట శివాలయం, కొడవలూరు మండలం గండవరం గ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత ఉదయకాలేశ్వరస్వామి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగాపలు సలహాలు, సూచనలు చేశారు. గండవరంలో 18, 19 న జరగనున్న జాతర, తెప్పోత్సవం, రథోత్సవ కార్యక్రమాలపై, ఆలయ ప్రాంగణంలో బారికేడింగ్, క్యులైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, క్షుణ్ణంగా చర్చించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. గండవరంలో అడిషనల్ యస్.పి. స్థాయి అధికారి ఆధ్వర్యంలో తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లు నిర్వహణ చేపట్టాలన్నారు. భక్తుల మనోభావాలు దష్టిలో ఉంచుకొని విధులలో అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని సూచించారు. దేవాదాయ, అన్ని శాఖల సమన్వయముతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు తొందరపడి గుంపులు గుంపులుగా దర్శనం కోసం తోపులాట చోటు చేసుకోకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. దేవాలయాలకు వచ్చే పోయే వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పార్కింగ్ కోసం భక్తులకు ఏర్పాటు చేసిన ప్రదేశంలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రల సేకరణ, నేరనియంత్రణకు సిసిఎస్ ప్రత్యేక బందాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకొని, పోలీస్ వారికి సహకరించి ఈ మహాశివరాత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శివాలయంలో బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్‌పి

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి కాకాణి

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వైసిపి ఘన విజయాన్ని సొంతం చేసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనం తపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రికి శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి గోవర్ధన్ రెడ్డికి గ్రామస్తులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విజయ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఇసనాక రమేష్ రెడ్డి ఉన్నారు.

లైన్‌మెన్‌పై దాడి అమానుషం

యుఇఇయు ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని రాజేంద్రనగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో విధి నిర్వహణలో భాగంగా బిల్లు చెల్లించలేదన్న కారణంగా విద్యుత్తు సరఫరాను నిలిపివేసేందుకు వెళ్లిన బి.హరిప్రసాద్ అను లైన్‌మెన్ పై మోహన్‌బాబు అను వినియో గదారుడు దాడికి పాల్పడటం అమానుషమని, దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి భద్రత కల్పించాలని యుఇఇయు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఈ ఘటనను నిరసిస్తూ నగరంలోని పలు విద్యుత్తు సబ్‌స్టేషన్ కార్యాలయాల ఎదుట ఉద్యోగులు, కార్మికులు లైన్‌మెన్ హరిప్రసాద్ రావుకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఒక ఉద్యోగిపై వినియోగదారుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించి ఉద్యోగినికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నగరాన్ని అంధకారం చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు.కాంట్రాక్టు కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుమన్ మాట్లాడుతూ ఉద్యోగిపై దాడి జరగటం అనేది సంస్థకు అవమానకరమన్నారు. రెగ్యులర్ ఉద్యోగుల పరిస్థితే ఇలా ఉంటే కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికుల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒక్కసారి అధికారులు ఆలోచన చేయాల్సి ఉంటుందన్నారు. యుఇఇయు నగర అధ్యక్ష, కార్యదర్శులు హరినారాయణ, నాగయ్య, పలు సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యుఇఇయు నాయకులు, విద్యుత్ లైన్‌మెన్లు

మాట్లాడుతున్న వైద్యులు

కుటుంబ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఏసిఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణంలోని ప్రసూతి వైద్యశాలలో కుటుంబ నియంత్రణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య ప్రారంభించారు. ఇనమడుగు, కొడవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ వై. వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు.స్టాటికల్ ఆఫీసర్ సహనా, పిపి యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ తతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహించి రిటైర్డు అయిన 38 మంది అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. గురువారం నగరంలోని టౌన్ హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డు ఉద్యోగుల కుటుంబ సభ్యులతో కూడిన షీల్డ్ ను శ్రీ ఆరికొండ. హరిబాబు జిల్లా అధ్యక్షులు, కల్పం శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి, డాక్టర్ కెఇసి విద్యాసాగర్ జిల్లా గౌరవాధ్యక్షులు గార్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎన్ రమేష్ నాథ్ హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పెద్దల సభకు రావడం, పెద్దలందరినీ అభినందించే కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన సర్వీస్ మొత్తంలో చిరు ఉద్యోగి నుండి డాక్టర్ల అధికారుల వరకు ఎవర్ని ఇబ్బందులకు గురి చేయకుండా, చార్జెస్ ఫ్రేమ్ చేయకుండా మంచిగా సేవ చేసేటట్లు చూడడం జరిగిందన్నారు. ఉద్యోగులను మన కుటుంబ సభ్యులు లాగా చూసుకోవడ చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు పి సత్యనారాయణ, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పి మోహన్ బాబు, రాష్ట్ర కోశాధికారి డి.సువర్ణ పాల్, ఏపిజిఈఎఫ్, హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, డాక్టర్ ఇఫ్తికార్ అహ్మద్, డాక్టర్ రంగారావు, డాక్టర్ పేరారెడ్డి డాక్టర్ సాయి ప్రతాప్ సింగ్, డాక్టర్ కష్ణ మూర్తి, వి శేషగిరిరావు గౌరవ న్యాయ సలహాదారులు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్ ఇందిరా, డాక్టర్ ఎస్ డి మున్వర్ సుల్తానా, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు,, ట్రెజరర్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమణయ్య, తదితరులు ప్రసంగించారు.

పొలంబడి గురించి అవగాహన కల్పిస్తున్న దశ్యం

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం డాక్టర్ వైఎస్ఆర్ పొలం బడి కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయధికారి యు. గీతాకుమారి పర్యవేక్షణలో, జరిగిన ఈ కార్యక్రమంలో ఏఇ ఓ డి. ప్రసన్న, విఏఎ జి సుమంత్ రైతులకు పొలంబడి సూత్రాలను తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

ఆక్రమిత ప్రభుత్వ భూమిలో సర్వే

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండ పంచాయతీకి చెంది న సర్వే నంబర్ 773/1 లోని సుమారు రూ. 50 లక్షల వి లువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. దీనిపై కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వరిగొండ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ విఆర్ఒ, సర్వేయర్‌తో వెళ్లి ఆక్రమిత ప్రభుత్వ భూమిని సర్వే చేయించారు.

ముఖ హాజరును రద్దుచేయాలి

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మికుల ముఖ యాప్ (ఫేస్ యాప్) ను రద్దు చేయాలని కోరుతూ గురువారం కావలి మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసులకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు తీసుకొచ్చిన పేస్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు చాలామంది చదువు లేని వారే ఉన్నారని, ఇలాంటి వారు స్మార్ట్ ఫోన్లను వాడి ముఖయాప్ ద్వారా మస్టర్ వేసుకోవడం అసాధ్యమైన విషయమన్నారు. దీనివలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నదన్నారు. ముఖ్యంగా దీనివలన కార్మికులు ఆందోళన చెందు తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఆలోచనను విరమించుకొని కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌర వాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, సిఐటియు పట్టణకార్యదర్శి వై.కష్ణమోహన్, యూనియన్ అధ్యక్షులు తురక శీనయ్య, కార్యదర్శి బిడదల మహేష్, నాయకులు ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, కావలి యేసు, పాముల సీనయ్య, శెట్టిపల్లి హైమావతిలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-విడవలూరు: అన్ని వర్గాల ఆశాజ్యోతిగా మారిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పథకాలు ప్రజల్లో సంతప్తికరంగా ఉన్నాయని గురువారం వాలంటీర్లు పార్టీ కన్వీనర్లు సమావేశంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రశ్నకుమారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వానికి వలంటీర్లు, పార్టీకి కన్వీనర్లు గహసారథులే వారధులు అని మార్చి 20 నుంచి 26 వరకు ప్రతి ఇంటికి వాలంటరీ సచివాలయం కన్వీనర్లతో అందుబాటులో ఉండాలన్నారు కొత్తగా నియమించిన గహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో పాటు నాయకులు వలంటీర్లతో మార్చి 20 నుంచి 26 వరకు ఇంటింటా తిరగాలన్నారు. గహ సారథులకు ప్రత్యేక కిట్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ కిట్లలో గహసారథులు ధరించడానికి ప్రత్యేక బ్యాడ్జ్‌లు ప్రజామద్దతు పుస్తకాలు కరపత్రాలు మొబైల్ స్టిక్కర్లు డోర్ స్టిక్కర్లు ఉంటాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజామద్దతు కోరాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనకు ఈ ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజలకు వివరించాలని తెలియజేశారు కార్యక్రమంలో మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి విజయ్ మోహన్ రెడ్డి, పుండ్ల అచ్యుత్‌రెడ్డి, నవీన్ రెడ్డి, కొండూరు వెంకటసుబ్బారెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్న

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యల పరిష్కారానికై ఏపీ టిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల తాలూకా జిల్లా స్థాయిలో దశల వారీగా పోరాట కార్యక్రమాలను చేపట్టనున్నామని జిల్లా నాయకులు ప్రకటించారు. గురువారం ఉదయగిరి తహశీల్దారు కార్యాలయం ఎదుట ఉదయగిరి ఏపీటిఎఫ్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రతినెలా ఒకటిన జీతాలు చెల్లించాలని, 12 వ పీఆర్సీ కమిటీనీ వేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని, డి ఎ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సందానికి సమ స్యల మెమొరాండం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ జిల్లా నాయకులు అజీజ్, ఖాజా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓబులేసు, సుబ్బారెడ్డి, జిల్లా కౌన్సిలర్ రత్నం, షబ్బీర్‌లు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

స్పెషల్ డ్రైవ్ సర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని అన్ని గ్రామాలలో జరుగుతున్న సుస్థిర అభివద్ధి లక్ష్యాల సర్వేను ఎంపిడిఓ పరిశీలించారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, 0–5 వయసు కలిగిన అంగన్‌వాడీ పిల్లలు 6–19 వయస్సు కలిగిన హైస్కూల్ పిల్లలను హెల్త్ వారి పురోగతి ఏమిటి అని తెలుసుకునే వాళ్లకు మరింత అభివద్ధి పరచడానికి పోషకాలు పరంగా అన్ని రకాల విద్యా పరంగా వాళ్లకు మెరుగుపరిచేందుకు ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో ఎంపిడిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు గురువారం అశ్వినీపురం, జంగాలపల్లి ,దేపూరు , తదితర గ్రామాలలో సంక్షేమ సహాయకులు మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు వాలంటీర్లు కలిసి చేస్తున్న ఎస్.డి.జి సర్వేలను పర్యవేక్షించిన ఆయన మాట్లాడారు. సర్వే వేగవంతం చేయాలని ఆధార్ కార్డులు లేని వారు త్వరితగతిన ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సహాయకులు రవూఫ్, ఎఎన్ఎం పద్మమ్మ, మహిళా పోలీస్ గౌసియ, వాలంటీర్లు రామ్మోహన్, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ

టాయిలెట్స్ నిర్మాణం వేగవంతం

ప్రజాశక్తి-ఉదయగిరి : మనబడి నాడు–నేడు ఫేసు –2 లో నూతన టాయిలెట్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పలు పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు నేడు ఫేసు –2 నిర్మాణలకు ప్రభుత్వం సరఫరా చేసిన నాలుగు రకాల టైల్స్‌లను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా అప్ప సముద్రం, బిజ్జంపల్లి, గడ్డంవారి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఉదయగిరి మెయిన్, దళితవాడ, ఎన్.బి, బిసి తెలుగు, గంగిరెడ్డిపల్లి, దుర్గం పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల పఠన నైపుణ్య సామర్థ్యాలను, పాఠశాలలోని అన్ని రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యతగా విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సహోపాధ్యాయులు, సిఆర్‌పి పాల్గొన్నారు.

టాయిలెట్ ప్లేటును అందజేస్తున్న ఎంఇఓ

నత్య పోటీలు

ప్రజాశక్తి-కావలి: జనవిజ్ఞాన వేదికసైన్స్ దినోత్సవ పోటీల వారోత్సవాల్లో భాగంగా గురువారం అత్యంతవైభవంగా శాస్త్రీయ–జానపద నత్యపోటీలు ప్రేక్షకులను అలరించాయి. కావలి రెడ్‌క్రాస్ భవన్లో జరిగిన శాస్త్రీయ జానపద నత్యపోటీలకు 30 పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు. వేషధారణ, అభినయం, హావ భావాలనుబట్టి న్యాయనిర్ణేతలు నాట్యాచార్యులు శ్రీ .ముత్తంశెట్టి ఉమామ హేశ్వర రావు, మరొక న్యాయ నిర్ణేత 'సంస్కతి' సంస్థనిర్వాహకులు ఎమ్.చంద్రశేఖరరావు విజేతలను నిర్ణయించారు. శాస్త్రీయ–జానపద – సందేశాత్మక – దేశభక్తిని ప్రబోధించే నత్యపోటీలను నిర్వహిస్తుందని ఉత్సాహంతో 150 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం పై హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు డా. బి.రవికుమార్, సెక్రటరీ, జి.హరనాధ్, జాయింట్‌సెక్రటరీ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు, కె. నారాయణ , కార్యవర్గ సభ్యురాలు , సి. శారద, కె.జాన్ లు పోటీలనిర్వహణకు పూర్తి సహకారం ఇచ్చారు .

19న ఎస్ఐ పరీక్షలు

ప్రజాశక్తి-కోవూరు: జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఈనెల 19న నిర్వహిస్తున్న ఎస్సై పరీక్షలు కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈఎస్ఐ పరీక్షల నిర్వహణ విభాగం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సందీప్ కుమార్ మాట్లాడుతూ తూర్పు ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 7835 మంది అభ్యర్థులు రాత పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షను నియమ నిబంధనలను అనుసరించి పకడ్బందీగా నిర్వహించాలని సందీప్ కుమార్‌కు సూచించారు ఈఎస్ఐ పరీక్షలను నెల్లూరు పోలీస్ శాఖ వివిధ విభాగాలుగా సమన్వయంతో సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అల్లూరు నగర పంచాయతీకి త్వరలో చెక్..!

..కావలి ఎంఎల్ఎ దష్టికి సమస్య
..శరవేగంగా వేగంగా పావులు

ప్రజాశక్తి-అల్లూరు

గత ఎన్నికల్లో వైసిపి విజయదుందుబి మోగించి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో 151 మంది ఎమ్మెల్యేలు అనూహ్య విజయాన్ని సాధించి అధికార పీఠాన్ని దక్కించుకున్నారు. కావలి నియోజకవర్గంలో కొంతమంది అధికార పార్టీ నేతలు అల్లూరు, నార్త్ మోపూరు, సింగపేట 3 పంచాయతీలను కలిపి 2021 జనవరి 8న నగర పంచాయతీగా ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది. గతంలో అల్లూరు,నార్త్ మోపూరు మేజర్ పంచాయతీలుగా కొనసాగుతూ ఉండేవి. ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా అడ్డగోలుగా ఆర్డినెన్స్ తీసుకొచ్చారని వైసిపి నాయకులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వ్యక్తి స్వార్థం కోసం ఇది చీకటి ఒప్పందమంటూ దుమ్మెత్తి పోశారు. నార్త్ మోపూరు వాసులు గ్రామపంచాయతీలో ఎలాంటి ఆమోదం లేకుండా దండోరా, నోటీసు బోర్డులో సమాచారం తెలపకుండా మా పంచాయతీని ఎలా విలీనం చేస్తారంటూ అధికారులను నిలదీసి పలు ధర్నాలు,రాస్తారోకోలు చేపట్టి తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సంబంధిత విషయంపై గ్రామస్తులు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం కోసం పోరాడుతున్నారు. ఈ గ్రామం ప్రస్తుత నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి గ్రామం. అనేక మంది ఆయనకు సమస్యను వివరించినట్లు పూర్తి సమాచారం. రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున ఎన్నికలు జరగకపోగా అభివద్ధి పూర్తిగా కుంటుపడిందని పలువురు ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఏడాదికి 2 దఫాలు ఇంటి పన్నులు తప్ప ఇంకేమి అభివద్ధి జరిగిందో చెప్పాలని బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ ప్రాంతవాసులు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో నగర పంచాయతీ వల్ల మాకు ఒరిగేదేమీ లేదని అనేక మంది రైతులు తెలియజేశారు. మేజర్ పంచాయతీగా కొనసాగే రోజులలో వర్షాకాలంలో బ్లీచింగ్, డ్రెయినేజీలకు దోమల మందు పిచికారి చేయడం జరిగేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉత్సవాలు వస్తే తప్ప ఇవి ఆచరణలో లేవని అధికార యంత్రాంగం పై చలోక్తులు విసురుతున్నారు. ఉపాధి పథకం ద్వారా పనులు చేసుకుంటూ అనేకమంది జీవనం సాగించగా నగరం వల్ల ఆ పథకం పూర్తిగా రద్దు కావడంతో అనేకమంది ఇతర మండలాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇటీవల కావలి ఎంఎల్ఎ అల్లూరులోని ఎంపీడీఓ కార్యాలయానికి విచ్చేయగా వైసిపి కార్యకర్తలు సంబంధిత విషయాన్ని ఆయన దష్టికి తీసుకువచ్చి నగర పంచాయతీగా కొనసాగితే గెలుపు నల్లేరుపై నడక లాంటిదని వివరించినట్లు ప్రచార భోగట్టా. ఉపాధి హామీ పనులతో కాలం గడుపుతున్న అనేకమంది ప్రజానీకం తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సమస్యను మీరే తీర్చాలని ఆ పార్టీ ముఖ్య నేతలు ఆయన్ని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అందరూ కలిసిమెమరాండం ఇస్తే అధికారులు, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి యథావిధిగా పంచాయతీలుగా మార్చేందుకు సుముఖత వ్యక్తపరిచారని ఆ పార్టీ నేతలు తెలిపారు.

నగర పంచాయతీ కార్యాలయం (ఫైల్)

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తూర్పు రాయలసీమ(చిత్తూరు , నెల్లూరు , ప్రకాశం) శాసనమండలి ఎన్నికలలో పోటీ చేస్తున్న పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి , ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను గెలిపించాలని ఆత్మకూరు సిపిఎం నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని , క్రెడ్ స్వచ్ఛంద సంస్థ వాగాలశ్రీహరి , సిఐటియు నాయకులు మోహన్ రెడ్డిలు గురువారం ఆత్మకూరు పట్టణంలోని జె ఆర్ పేట ప్రాంతంలో ఓటర్లను కలుసుకొని ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలను పరిష్కరించే దిశగా కషి చేస్తారన్నారు. , పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

నూతన క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండల కేంద్రంలోని బద్వేల్ రోడ్డులో మసీదు పక్కన నూతనంగా నిర్మించిన నటరాజ క్లినిక్ ను ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా మెరుగైన వైద్య సేవలు మా క్లినిక్‌లో అందిస్తామన్నారు. పలు రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారన్నారు. 24 గంటలు వైద్యులు ఉంటారన్నారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవానికి ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, అరికట్ల పుల్లయ్య నాయుడు, పలువురు అతిథులు పాల్గొన్నారు.

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటలపై ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: విద్యార్థులు ఆటలపై ఆసక్తి కనపరచాలని బిఆర్ఆర్ మెమోరియల్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మహేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుడితిపాలెం గ్రామంలోని బిఆర్ఆర్ మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడితిపాలెం గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్ విచ్చేశారు. విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన జెండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి తగ్గిందని, దీనిని అధిగమించి విద్యార్థు లందరూ క్రీడారంగం వైపు మొగ్గుచూపాలన్నారు. క్రీడలతో విద్యార్థులకు మానసి కోల్లాసంతో పాటు శారీరిక ధఢత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఇసుక ఉచితం చేస్తాం

ప్రజాశక్తి-ఉదయగిరి: టిడిపి అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికులు సామాన్య ప్రజల కోసం ఇసుకను ఉచితం చేస్తామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంగళరావు నగర్, నేలటూరు పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యూనిట్ బూత్ ఇన్‌ఛార్జ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వెనుక బడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివద్ధి చెందాలంటే ఫ్యాక్టరీలు నిర్మాణంతో నిరుద్యోగ వలసలను అరికట్టొచ్చని అదేమి జగన్ ప్రభుత్వానికి పట్టక నవరత్నాల పేరుతో అభివద్ధిని శూన్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంత రైతులు ప్రజల ఏకైక జీవన మార్గమైన సీతారామ సాగర్ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు కలగా మిగిలిందని దుయ్యబట్టారు. పెరిగిన నిత్యావసర ధరలు కరెంటు, బస్సు, గ్యాస్ ఛార్జీలతో రాష్ట్రమంతా ప్రజలు ఇదేమి ఖర్మం అని ఆవేదన చెందుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రతి గ్రామంలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జ నరసింహులు, మా బాషా, ఖాన్సా మస్తాన్, నాయకులు శివకష్ణ, రవీంద్ర ,హరికష్ణ, చెన్నారాయుడు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నేత పై దాడి

ప్రజాశక్తి-అల్లూరు: మండలంలోని బీరంగుంట గ్రామానికి చెందినతెలుగుదేశం పార్టీ నేత తిరుమల శెట్టి నరేంద్ర పై గురువారం దాడి చేయగా అల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ పైడేరు వాగు వద్ద తన పొలం ఉందని వైసీపీ నాయకులు మట్టిని తరలిస్తూ ఉండగా నా పొలం వద్ద మట్టి ఎందుకు తీస్తున్నారని అడిగినందుకు చలకతో గుమ్మడి సాయి చరణ్, మునికష్ణ, తిరుమల శెట్టి సతీష్, పొంకం హరి బాబు నాపై విచక్షణారహితంగా దాడి చేశారని బాధితుడు వివరించారు. సంఘటన జరిగిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు హుటా హుటిన ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని దాడికి గల కారణాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసుల రెడ్డి, అరగల రమణయ్య, విష్ణు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మట్టి మాఫియాగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు జెసిబిలతో రాత్రి,పగలు తేడా లేకుండా మట్టిని దోచుకు వెళ్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపిం చారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దీశ్యం

సభ్యత్వ నమోదుతో బీమా సౌకర్యం

ప్రజాశక్తి-బిట్రగుంట: రాష్ట్రంలో ఏ పార్టీ చేయనటువంటి క్రియాశీల సభ్యత్వం నమోదుతో ఐదు లక్షల ప్రమాద బీమా సౌక ర్యాన్ని జనసేన పార్టీ కల్పిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీ వరకు జనసేన క్రియాశీల సభ్యత్వం ప్రతి జనసేన సైనికులు, వీర మహి ళలు నమోదు చేసుకోవాలని, తద్వా రా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేం దుకు ప్రమాద బీమా వర్తించే విధంగా ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నటు వంటి ఏకైక పార్టీ జనసేన అని తెలిపారు.

మాట్లాడుతున్న మాలేపాటి

ఇంటింటికి టిడిపి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ 40వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాలేపాటి. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం 27వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి పరిపాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ వార్డులోని ప్రజలతో మాట్లాడితే అర్థం అవుతుందన్నారు. ఈ వార్డులో దోమల సమస్య, పందుల సమస్య విప రీతంగా ఉందన్నారు. ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారని, మున్సిపల్ అధికారులు ఏం చేస్తు న్నారో అర్థం కావడం లేదన్నారు. అప్పు తీసుకురానిదే రాష్ట్రంలో ఏ కార్యక్రమమూ జరిగే పరిస్థితుల్లో లేదని, ఇదంతా జగన్ ఘనతేనని వ్యాఖ్యానించారు. ప్రజల ఖాతాల్లో 10,15 వేలు డబ్బులు వేసినంత మాత్రాన వారి జీవితాలు బాగు పడవని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోతుగంటి అలేఖ్య, 40 వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ రఫీ, మహిళలు, అధిక సంఖ్య లో ముస్లిం యువకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని చింతలపాలెం పంచాయతీలో జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్ , మండల పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పూనూరు భాస్కర్ రెడ్డి , మందపల్లి మాల్యాద్రి ,ఉప్పు టూరు సుధీర్ బాబు , ఏగూరి రఘు, పచ్చా పెంచల నాయుడు , మాదిరెడ్డి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కావలి: జాతీయస్థాయి స్టూడెంట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ఆరవ సీజన్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పెదపవని విద్యార్థులు మొదటి స్థానం స్థానం సాధించి సత్తా చాటారు. రెండు రోజులుగా ఈ విద్యా లోకం ఎల్‌టిఐ మైండ్ ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో బెంగళూరు వేదికగా ఎల్‌టిఐ మైండ్ ట్రీ క్యాంపస్‌లో జరిగిన నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రెండవ, చివరి దశ పోటీలలో దేశం మొత్తం నుంచి 26 గ్రామీణ, 26 పట్టణ ప్రాంత బందాలు కలిసి పోటీ పడ్డాయి. పెదపవని పాఠశాల బందం నాలుగవ స్థానంలో నిలిచి నందుకు పాఠశాల, తల్లిదండ్రుల తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పాఠశాల ప్రధాన ఆచార్యులు కె.స్నేహలత ప్రకటించారు.

మాట్లాడుతున్న ఎస్‌పి విజయారావు

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని గండవరం ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పి విజయారావు స్పష్టం చేశారు. గండవరంలోని గంగా పార్వతీ సమేత ఉదయకళేశ్వరస్వామి వార్లను గురువారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎస్‌పి పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రంగా గుర్తింపు పొందిన ఉదయకళేశ్వరుని బ్రహ్మోత్సవాలకు వేలాదిగా భక్తులు రానున్నారన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన మైన 18,19,20 తేదీల్లో జరిగే ఉత్సవాలకు భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో ఆ మూడ్రోజులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎఎస్‌పి హిమవతి, డిఎస్‌పి. వీరాంజనేయరెడ్డి, సిఐలు జి.రామారావు, కె.రామకష్ణారెడ్డి, ఎస్ఐ జి.సుబ్బారావు, ఈఓ బండి శాంతయ్య, నిర్వాహక కమిటీ సభ్యుడు రామిరెడ్డి రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు: ఎస్‌పి ఆదేశాల మేరకు మండలంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఎస్ఐ విశ్వనాథరెడ్డి గురువారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించకపోవడం, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి: సంయుక్త సేవాసంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం పరిసర ప్రాంత మైన ముసునూరు వాసులు మద్దూరుపాడు. శ్రీనివాసులు – రాజేశ్వరి, దంపతుల కుమారుడు కీ.శే. మద్దూరుపాడు. వెంకటేష్ జ్ఞాపకార్థంగా పట్టణంలోని కాలేరు గుంట సమీపంలో ఉన్న గిరిజనులకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈసందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు శ్రీనివాసులు – రాజేశ్వరి దంపతులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామన్నారు.

మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ

పన్నుల వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-కొడవలూరు : వచ్చే మార్చి ఆఖరు కల్లా ప్రతీ పంచాయతీలో ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని జెడ్‌పి సిఇఒ ఇన్‌ఛార్జి డిపిఒ చిరంజీవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాల ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శిలతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసూలుకు ఇంకా 40 రోజులు గడువు ఉన్నందున ప్రతీ ఒక్కరూ వంద శాతం వసూలుకు కషి చేయాలన్నారు వసూలులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నందున ఈ కార్యక్రమం అన్నీ పంచాయతీలలో విజయవంతంగా జరగాలన్నారు. ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరించడంతోపాటు చెత్తతో సంపద కేంద్రానికి తరలించడం జరగాల న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారి కిషోర్‌బాబు

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని వేములవాడ గ్రామంలో రైతులకు గ్రామ సచివాలయంలో ధాన్యం కనుగొను కేంద్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కనీస మద్దతుతో ధర ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ కనీస మద్దతు ధర వివరాలు వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మే ప్రక్రియను పాటించాల్సిన విధానం రైతులకు వివరించారు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కావలి: మానవత – నైతికత ఉద్యమంలో భాగంగా గురువారం కావలిలోని శ్రీ సాయి విద్యానికేతన్, ఐ.పి.ఎస్ స్కూల్‌లో 7,8,9,10వ తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీ కార్యక్రమం జరిగింది. ఇందులో 40మంది విద్యార్థులు ""ప్రస్తుత సమాజం లో మానవ విలువలు, నైతికతల ప్రాముఖ్యత"" పై వ్యాసరచన రాశారు. ఇందులో జమా తే ఇస్లామి హింద్, కావలి బాధ్యులు రఫీ, సభ్యులు సయ్యద్ జిలానీ, నూర్జహాన్, బుష్రా, ఫర్హా, రైజ్వన, ఖాసిం, జిల్లా మహిళాబాధ్యులు ఫాతిమా పాల్గొన్నారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సభ్యులు అబుల్ అలా, ఖాసిం, సైఫ్యుల్ల కరీం బాషా, సల్మా పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE GUDUR
O.S.No.110 OF 2019
Yaram Lavanya, W/o Anil Kumar @ Anil Naidu, r/o Goginenipuram, Nellaturu Village, Gudur Rural Mandal,Tirupati (Dist). .... Plaintiff
VS
Madaparthi Srinivasulu S/o Audiseshaiah, Govt. Teacher, resident of Lakshmi Nagar, Kovur Village & Mandal, SPSR Nellore (Dist). ....Defendant
నోటీసు
ఇందుమూలముగా తెలియచేయడమేమనగా పై నెంబరు కేసునందు గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గూడూరు వారు మీ నోటీసుకు గాను తేది.31.03.2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున పై తెలిపిన తేదిన పై తెలిపిన కోర్టునకు ఉదయం10.00గంటలకు మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసింది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు,
Y. అరవింద్, M.B.A, LLB,
వాది తరపు న్యాయవాది
గూడూరు– 524 101.